క్లుప్తంగా

మంత్రి పొన్నంను కలిసిన న్యాయవాదులు



మంత్రి పొన్నంతో న్యాయవాదులు

జమ్మికుంట: రాష్ట్ర బీసీ సంక్షేమ, రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌ను హైదరాబాద్‌లోని మినిస్టర్స్ క్వార్టర్స్‌లో కాంగ్రెస్ పార్టీ హుజూరాబాద్ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్, జమ్మికుంట, ఇల్లందకుంట, వీణవంక మండలాల్లోని న్యాయవాదులు శుక్రవారం కలిశారు. జమ్మికుంటలో ప్రథమ శ్రేణి జుడిషయల్ మేజిస్ట్రేట్, జూనియర్ సివిల్ జడ్జి కోర్టులను ఏర్పాటు చేయాలని వినతిపత్రం అందజేశారు. మంత్రి పొన్నం సానుకులంగా స్పందించారని, ప్రభుత్వం దృష్టికి తీసుకుపోతానన్నారని తెలిపారు. న్యాయవాదులు వంగళ పవన్‌కుమార్, ఏబూషి లింగారెడ్డి, నక్క సత్యనారాయణ, మొలుగూరి సదయ్య,నూతల శ్రీనివాస్, రవికంటి మధుబాబు, పిట్టల రాజేశ్, అబ్బరవేణి రాజకుమార్, లింగమూర్తి, వంశీకృష్ణ, దూడపాక శ్రీనివాస్ పాల్గొన్నారు.

విశ్వబ్రాహ్మణ చైతన్య యాత్ర



చైతన్యయాత్రలో మాట్లాడుతున్న నాయకులు

గంగాధర: మండలంలోని మధురానగర్ చౌరస్తాలో శుక్రవారం విశ్వబ్రాహ్మణ చైతన్య యాత్ర నిర్వహించారు. విశ్వబ్రాహ్మణ సంఘం నాయకుడు పుష్పగిరి విశ్వనాథ మాట్లాడుతూ....ప్రభుత్వం పదిమంది సభ్యులతో విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని, ఆలయాల్లో పూజలు చేయడానికి అవకాశం ఇవ్వాలని, మహిళలకు రూ.పదిలక్షల వడ్డీలేని రుణం మంజూరు చేయాలన్నారు. కట్టెకోత మిషన్ లైసెన్సులు వడ్రంగులకే ఇవ్వాలని, కంచర వృత్తిదారులకు ఇత్తడి, రాగి, అల్యూమినియం పనులకు సంబంధించి పరిశ్రమలు ఏర్పాటు చేసి ప్రోత్సహించాలని డిమాండ్ చేశారు. చైతన్యయాత్రలో సంఘం అధ్యక్షుడు కొత్తపల్లి సత్యనారాయణ, సభ్యులు పాములపర్తి రామస్వామి, కొత్తపల్లి దయాసాగర్, వెంకటస్వామి, లచ్చయ్య, నాగరాజు, గోపి, వెంకటరమణ, రాజయ్య పాల్గొన్నారు.

వైద్యశిబిరం



పరీక్షలు చేస్తున్న వైద్య సిబ్బంది

చొప్పదండి: పురపాలక సంఘంలో పారిశుద్య కార్మికులకు వైద్య పరీక్షలు చేశారు. మున్సిపల్ కమిషనర్ నాగరాజు ఆధ్వర్యంలో స్వచ్చతాహీ సేవా కార్యక్రమం నిర్వహించారు. యూనిసెఫ్ జిల్లా సమన్వయ కర్త కిషన్‌స్వామి హాజరై మాట్లాడారు. పారిశుద్య కార్మికుల సేవలు వెల కట్టలేనివని హెల్త్‌కార్డులు పంపిణీ చేశారు. అనంతరం వ్యక్తిగత, పరిసరాల శుభ్రత, తడి, పొడిచెత్తపై అవగాహన కలిగించారు. కార్యక్రమంలో వైద్యాధికారి సురేందర్, మేనేజర్ ప్రశాంత్ కుమార్, అంజయ్య, శివాణి, శ్రీదేవి, తదితరులు పాల్గొన్నారు.

లాభాల బాటలో చిగురుమామిడి పీఏసీఎస్



మాట్లాడుతున్న వెంకటరమణారెడ్డి

చిగురుమామిడి: చిగురుమామిడి ప్రాథమిక సహకార సంఘం లాభాల బాటలో పయనిస్తోందని, రూ.కోటికిపైగా కేడీసీసీబీలో ఫిక్స్‌డ్ డిపాజిట్ చేశామని సంఘం చైర్మన్ జంగ వెంకటరమణారెడ్డి తెలిపారు. శుక్రవారం సంఘం అర్ధవార్షిక మహాసభలో మాట్లాడారు. సంఘం లావాదేవీలను అసిస్టెంట్ సీఈవో కుమారస్వామి చదివి వినిపించారు. మండలంలోని రైతులకు రూ.10.18 కోట్ల రుణాలు ఇచ్చామని, గత యాసంగి సీజన్‌లో 1.33 లక్షల క్వింటాళ్ల ధాన్యం కొనుగోలు చేశామన్నారు. చిగురుమామిడి, ఇందుర్తి, రేకొండ గ్రామాల్లో సింగిల్ విండో ఆధ్వర్యంలో రైతులకు యూరియా బస్తాలు పంపిణీ చేశామన్నా రు. చిగురుమామిడి, ఇందుర్తి గ్రామాల్లో గో దాంల నిర్మాణానికి స్థలం మంజూరు చేయాలని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌కు విజ్ఞప్తి చేశారు. సమావేశంలో సింగిల్‌విండో వైస్ చైర్మన్ కరివేద మహేందర్‌రెడ్డి, డైరెక్టర్లు కూతురు రవీందర్‌రెడ్డి, తాళ్లపల్లి తిరుపతి, పోతరవేని శ్రీనివాస్, చాడ శ్రీధర్‌రెడ్డి, పేరాల లక్ష్మి, బండి లక్ష్మి, సీఈఓ కాటం నర్సయ్య, సిబ్బంది శ్రీనివాస్, లింగయ్య, పవన్ ఆయా గ్రామాల రైతులు పాల్గొన్నారు.



రోజుకో ప్రత్యేకత



తెలంగాణకు చెందిన పండుగ. బొడ్డెమ్మ మొదలు సద్దుల బతుకమ్మ వరకు రోజుకో ప్రత్యేకత ఉంది. బతుకమ్మను ఇంటి దేవతగా కొలుస్తాం. అమ్మమ్మ, అమ్మ, అక్కా, చెల్లెలతో కలిసి బతుకమ్మ పేరుస్తాను. అందులో నైపుణ్యాన్ని ప్రదర్శించడం చాలా సంతోషంగా ఉంటుంది. పోటాపోటీగా బతుకమ్మను పేరుస్తాం. ఈ పండుగ మనకు నైతిక విలువలు కూడా అలవాటు చేస్తుంది.

– మీస అపర్ణ, తిమ్మాపూర్

బతుకమ్మ పాటల్లో కష్ట సుఖాలు



బతుకమ్మ పాటల్లో కష, సుఖాలు, భక్తి వుంటుంది. రకరకాల పువ్వులు రంగురంగుల్లో పూసి ఉంటాయి. గునుగు, తంగేడు పూలు ఎక్కువగా పూస్తాయి. ఆడపడుచులు ప్రకతి సౌందర్యాన్ని రంగురంగుల పువ్వులతో కీర్తిస్తూ పండుగను జరుపుకుంటారు. పండుగ తెలంగాణలో సౌందర్యం, ఆత్మగౌరవం పెంపొందిస్తుంది.

– గోవిందుల అన్షు, వాగేశ్వరి ఇంజనీరింగ్ కళాశాల, తిమ్మాపూర్

పూల పండుగ



బతుకమ్మ పూల, ఆడబిడ్డల పండుగ, ఊరంతా సందడిగా ఉంటుంది. తొమ్మిది రోజులు రోజొక్క పేరుతో ఆడుతాం. ఎక్కడ ఉన్నా బతుకమ్మ పండుగకు సొంత ఊరికి వెళ్తాం. ప్రకతి, దేవుడిని పూజించడంతో పాటు శీతాకాలం ప్రారంభాన్ని సూచిస్తుంది. బతుకమ్మ పండుగ మహిళలకు ప్రత్యేకం.

– మడికంటి హాసిని, మైలారం, గన్నేరువరం



చెక్‌డ్యాం పరవళ్లు.. చూపరులకు కనువిందు

వీణవంక: మూడు రోజులుగా కురుస్తున్న వర్షాలకు వీణవంక చెక్‌డ్యాం పరవళ్లు తొక్కుతోంది. ఎగువ నుంచి భారీ వరద వస్తుండటంతో చెక్‌డ్యాం ఉప్పొంగి ప్రవహిస్తోంది. ఈ దృశ్యాలు చూపరులకు కనువిందు చేస్తుండటంతో కరీంనగర్‌కు వెళ్లే వాహనదారులు సెల్ఫీలు తీసుకుంటున్నారు. రాబోయే యాసంగి పంటకు ఢోకా లేదని రైతులు సంబరపడుతున్నారు. తాగు, సాగునీటి కష్టాలు తీరనున్నాయని ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

బతుకమ్మ సంబురాలు



చొప్పదండి: వేడుకల్లో విద్యార్థినులు, అధ్యాపకులు

చొప్పదండి: పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో శుక్రవారం విద్యార్థినులు బతుకమ్మ సంబురాలు నిర్వహించారు. రంగురంగుల పూలతో బతుకమ్మలను పేర్చి ఆడిపాడారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ శరత్, ఎన్ఎస్ఎస్ అధికారి సబితారాణి, శ్రీధర్, భరణి, అనిత, ఐలయ్య, మనోహర స్వామి, రాజేందర్ రెడ్డి, రాజశేఖర్, రాజమౌళి, తదితరులు పాల్గొన్నారు.

శంకరపట్నం: మండలంలోని కేశవపట్నం ప్రాథమిక ఆరోగ్యకేంద్రం ఆవరణలో డాక్టర్లు, ఏఎన్ఎంలు బతుకమ్మ ఆడారు. నిత్యం వైద్య సేవలో బిజీగా ఉంటే వైద్యులు, సూపర్‌వైజర్లు, ఏఎన్ఎంలు ఉల్లాసంగా బతుకమ్మ ఆడిపాడారు. కార్యక్రమంలో వైద్యాధికారి శ్రావణ్‌కుమార్, తదితరులున్నారు.

విద్యుత్ అధికారుల పొలంబాట



గన్నేరువరం: మండలంలోని ఖాసీంపేట గ్రామంలో శుక్రవారం విద్యుత్ అధికారులు పొలంబాట నిర్వహించారు. కార్యక్రమానికి ఏడీ ఉపేందర్ హాజరయ్యారు. కార్యక్రమంలో భాగంగా పొలం దగ్గర జరిగే విద్యుత్ ప్రమాదాలపై రైతులకు అవగాహన కల్పించారు. కెపాసిటర్లు వాడడం వల్ల కలిగే ప్రయోజనాలను వివరించారు. కెపాసిటార్లు బిగించుకొని సంస్థ అభివద్ధికి తోడ్పడాలని, విద్యుత్ సమస్యలను సిబ్బందికి తెలియజేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఈ ఆంజనేయులు, విద్యుత్‌శాఖ సిబ్బంది, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

‘పద్ధతి మార్చుకోకపోతే ప్రజలు తరిమి కొడతారు’



మాట్లాడుతున్న ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్

జమ్మికుంట: మున్సిపాలిటీల అభివృద్ధికి ప్రభుత్వం నిధులు కేటాయించిందని, నేను తెచ్చానని చెప్పుకుంటున్న ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి పద్ధతి మార్చుకోకపోతే ప్రజలు తరిమికొడతారని ఎమ్మెల్సీ, టీపీసీసీ ఉపాధ్యక్షుడు బల్మూరి వెంకట్ అన్నారు. శుక్రవారం పట్టణంలోని హౌజింగ్‌బోర్డు కాలనీ, మేదరివాడ, 30వ వార్డుల్లో నెలకొల్పిన దుర్గామాతను దర్శించుకున్నారు. హుజూరాబాద్ నియోజకవర్గ ప్రజల సమస్యలను ప్రభుత్వానికి నివేదించి, అభివృద్ధి వైపు నడిపించాలన్నారు. ప్రభుత్వం చేస్తున్న సంక్షేమం, అభివృద్ధిని అడ్డుకుంటామని చూస్తే ప్రజలు బుద్ధి చెబుతారని హెచ్చరించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు తుమ్మేటి ప్రవీణ్‌రెడ్డి, పొనగంటి మల్లయ్య, నాయకులు పాల్గొన్నారు.

పిల్లల ప్రవర్తన గమనిస్తుండాలి



మాట్లాడుతున్న ప్రిన్సిపల్ విశ్వనాథరెడ్డి, లెక్చరర్లు

హుజూరాబాద్: తల్లిదండ్రులు పిల్లల ప్రవర్తన ఎప్పటికప్పుడు గమనిస్తుండాలని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ఆంజనేయరావు అన్నారు. ఇంటర్మీడియట్ బోర్డు కమిషనర్ కృష్ణఆదిత్య ఆదేశాల మేరకు శుక్రవారం కళాశాలలో అధ్యాపకులు, తల్లిదండ్రుల సమావేశం నిర్వహించారు. కళాశాలలో అన్నిరకాల సదుపాయాలున్నాయని, అనుభవగల అధ్యాపకులతో బోధన జరుగుతుందన్నారు. కళాశాల నుంచి ఇంటికి వచ్చిన విద్యార్థిని ఎప్పటికప్పుడు కళాశాల పనితీరు, బోధన తీరు గురించి అడిగి తెలుసుకోవాలన్నారు. మత్తుపదార్థాలు, సెల్ ఫోన్లకు దూరంగా ఉండేలా చూడాలన్నారు.

జమ్మికుంట: పిల్లల చదువుపై తల్లిదండ్రులు శ్రద్ధ కనబరిస్తే మంచి ఫలితాలు వస్తాయని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఇంచార్జి ప్రిన్సిపల్ విశ్వనాథరెడ్డి అన్నారు. శుక్రవారం విద్యా కమిషన్ ఆదేశాల మేరకు కళాశాలలో పేరెంట్స్, లెక్చరర్ల సమావేశం నిర్వహించారు. సమావేశంలో పాల్గొంటే విద్యార్థుల ఆసక్తి, చదువు, హాజరుశాతం, గ్రేడింగ్ తదితర విషయాలు తెలుస్తాయన్నారు.

జీఎస్టీ తగ్గింపుతో ఊరట

హుజూరాబాద్: జీఎస్టీ తగ్గింపుతో పేద, మధ్య తరగతి ప్రజలకు ఊరట లభిస్తుందని బీజేపీ జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి అన్నారు. శుక్రవారం పట్టణంలో కొత్త ట్రాక్టర్‌ను కొనుగోలు చేసిన వినియోగదారుడిని సన్మానించారు. కేంద్ర ప్రభుత్వం గూడ్స్ సర్వీస్ ట్యాక్స్ సులభతరం చేస్తూ పన్నుల భారాన్ని తగ్గించి లాభం చేకూరే నిర్ణయం తీసుకుందన్నారు. కాంగ్రెస్ పాలనలో పెరిగిన ధరలు, పన్నుల భారంతో ప్రజలు సతమతమయ్యేవారని, అన్నిరంగాల వారిని సంతృప్తి పరిచేలా పీఎం మోదీ నిర్ణయాలు తీసుకుంటున్నారని, ఆయన నాయకత్వాన్ని ప్రజలు కోరుకుంటున్నారని పేర్కొన్నారు. కార్యక్రమంలో తూర్పాటి రాజు, రాముల కుమార్, నల్ల సుమన్, నరాల రాజశేఖర్, రాజు, కొండాల్‌రెడ్డి, రాజశేఖర్, పోచంపల్లి సహదేవ్ తదితరులున్నారు.

సంతకాల సేకరణ

గన్నేరువరం: గన్నేరువరం మండలం నుంచి కరీంనగర్ వెళ్లడానికి మానేరు వాగుపై గన్నేరువరం, యాస్వాడ మార్గంలో బ్రిడ్జి నిర్మాణం నిర్మించాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం బ్రిడ్జి జేఏసీ చైర్మన్ సంపతి ఉదయ్ కుమార్ మండల కేంద్రంలో సంతకాల సేకరణ చేపట్టారు. యాస్వాడ మీదుగా బ్రిడ్జి నిర్మిస్తే ప్రజలందరికీ ఉపయోగకరంగా ఉండడంతో పాటు జిల్లా కేంద్రానికి దూర భారం తగ్గుతుందన్నారు. చొక్కారావుపల్లి వద్దు గన్నేరువరం ముద్దు అని నినాదాలు చేశారు. కార్యక్రమంలో నాయకులు పుల్లెల లక్ష్మణ్, మాజీ జెడ్పీటీసీ జువ్వాడి మన్మోహన్‌రావు, గంప వెంకన్న, కటకం తిరుపతి, బుర్ర తిరుపతి గౌడ్, న్యాత సుధాకర్, చింతల శ్రీధర్ రెడ్డి, బూర వెంకటేశ్వర్లు, పుల్లెల రాము, గొల్లపల్లి రవి పుల్లెల జగన్, గ్రామస్తులు పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

నూతన కార్యవర్గం

చొప్పదండి: పట్టణంలో ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం నూతన కార్యకవర్గాన్ని శుక్రవారం పెన్షనర్స్ భవనంలో ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా నాగుల గురుమూర్తి, కార్యదర్శిగా గుర్రం రాంరెడ్డి, కోశాధికారిగా నల్ల లక్ష్మారెడ్డి, అసోసియేట్ అధ్యక్షుడిగా బద్దం గంగారెడ్డి, ఉపాధ్యక్షుడిగా పాలూరి సురేందర్, యాళ్ల కమల, డోలి రాజయ్య ప్రచార కార్యదర్శిగా, సంయుక్త కార్యదర్శిగా తమ్మడి శాంత, ఆర్గనైజింగ్ కార్యదర్శిగా దూస లక్ష్మీనర్సయ్య, గౌరవ అధ్యక్షుడిగా భూమయ్య ఎన్నికయ్యారు.

రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ అధ్యక్షుడిగా శ్యాంసుందర్‌రెడ్డి

రామడుగు: రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ రామడుగు మండలం అధ్యక్షుడిగా గోపాల్‌రావుపేట గ్రామానికి చెందిన కర్ర శ్యాంసుందర్ రెడ్డిని సంఘం సభ్యులు శుక్రవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గ్రామంలో సంఘం సభ్యుల సమావేశం నిర్వహించారు. గౌరవాధ్యక్షుడిగా కర్ర రాజిరెడ్డి, ప్రధాన కార్యదర్శిగా ముదుగంటి రాజిరెడ్డి, కోశాధికారిగా కర్ర రాంచెంద్రారెడ్డి, అసోసియేట్ అధ్యక్షుడిగా దుద్దెనపల్లి లచ్చయ్య, ఉపాధ్యక్షుడిగా గోలి మధుసూదన్ రెడ్డి, ఎడవెల్లి ముకుందరెడ్డి, ఆర్గనైజింగ్ కార్యదర్శిగా నాగరాజు, మనోహర్, జాయింట్ సెక్రటరీగా జి. వీరారెడ్డి, పబ్లిక్ సెక్రటరీగా పీచు రాంరెడ్డి ఎన్నికయ్యారు. ఎన్నికలను జిల్లా అధ్యక్షుడు మోసం అంజయ్య, ప్రధాన కార్యదర్శి దామెర మహేందర్‌రెడ్డి, బి.నరేందర్, డి. బీరయ్య ఆధ్వర్యంలో నిర్వహించారు.

జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక



మానకొండూర్: మండలంలోని దేవంపల్లి సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయం పదో తరగతి విద్యార్థి వేణు జిల్లాల మధ్య జరిగిన సబ్ జూనియర్ బాల్ బ్యాడ్మింటన్ పోటీల్లో తృతీయ స్థానం సాధించి జాతీయస్థాయికి అర్హత సాధించినట్లు ప్రిన్సిపాల్ గోలి జగన్నాథం తెలిపారు. జనగామ జిల్లాలో ఈ నెల 13 నుంచి 15వ తేదీ వరకు జరిగిన పోటీల్లో పాల్గొని జాతీయస్థాయి బాల్ బ్యాడ్మింటన్ పోటీలకు ఎంపికయ్యాడని ఉపాధ్యాయులు అభినందించారు.

విద్యార్థికి అభినందన

చొప్పదండి: పీఎంశ్రీ నవోదయ విద్యాలయం ఆరో తరగతిలో ప్రవేశానికి చొప్పదండి పట్టణానికి చెందిన జాతరగొండ కౌశిక్ ఎంపికయ్యాడు. మున్సిపల్ కమిషనర్ కీర్తి నాగరాజు శుక్రవారం విద్యార్థిని అభినందించారు. పట్టణంలోని బాలికల ఎంపీపీఎస్‌లో నాల్గో తరగతి వరకు చదివిన కౌశిక్ నవోదయలో చేరేందుకు ఓ కోచింగ్ సెంటర్‌లో శిక్షణ పొందాడు. లాభాపేక్ష లేకుండా కోచింగ్ సెంటర్ నిర్వహిస్తున్న మొల్మూరి రమేశ్‌ను కమిషనర్ సన్మానించారు.

ఉద్యోగాలు భర్తీ చేయాలి

చొప్పదండి: రెండు కోట్ల ఉద్యోగాలు భర్తీ చేసే వరకు యువత కేంద్ర ప్రభుత్వాన్ని నిలదీయాలని డీవైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు నరేశ్ పటేల్ డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో శుక్రవారం డీవైఎఫ్ఐ ముఖ్య కార్యకర్తల సమావేశంలో మాట్లాడారు. యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాల్సిన ప్రభుత్వం కార్పొరేట్లకు రూ.లక్షల కోట్ల రుణాలు మాఫీ చేస్తుందని, ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటు పరం చేస్తుందని విమర్శించారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు ఎ. అశోక్, దేవేందర్, చరణ్, శివ, కిషోర్ విశాంత్, రవి, రాజు పాల్గొన్నారు.

డ్రోన్ శిక్షణ పూర్తి

హుజూరాబాద్‌రూరల్: మండలంలోని సింగాపూర్ కిట్స్ ఇంజనీరింగ్ కళాశాల సిబ్బంది డ్రోన్ శిక్షణ పూర్తి చేసుకున్నారని కళాశాల డైరెక్టర్ డాక్టర్ కందుకూరి శంకర్ శుక్రవారం తెలిపారు. ఏరో విజన్‌తో శిక్షణపై ఒప్పందం కుదుర్చుకున్నామని, శిక్షణలోని అంశాలు వ్యవసాయరంగంలో ఉపయోగపడే విధంగా తెలియజేస్తారని వివరించారు.

ఇద్దరిపై కేసు

శంకరపట్నం: గ్రామాల్లో చెత్త సేకరణ చేస్తూ దొంగతనానికి యత్నించిన ఇద్దరు మహిళలపై కేసు నమోదు చేశామని ఎస్సై శేఖర్‌రెడ్డి తెలిపారు. హుజూరాబాద్‌కు చెందిన మహిళలు విధుల్లో తిరుగుతూ ఇంటి తాళాలు పగలగొట్టి దొంగతనానికి యత్నించారని వివరించారు.



నేలకొరిగిన వరి

శంకరపట్నం: రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలకు కొత్తగట్టు, అంబాల్‌పూర్ గ్రామాల్లో వరిపంట నేలకొరిగింది. దీంతో రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

వర్షానికి కూలిన ఇల్లు

హుజూరాబాద్‌రూరల్: మండలంలోని కాట్రపల్లి గ్రామానికి చెందిన ముప్పు స్వామి ఇల్లు కూలిపోయింది. గురువారం రాత్రి కురిసిన వానకు ఇల్లు కూలిపోగా ఆ సమయంలో ఇంట్లో ఎవరూ లేకపోవడంతో పెనుప్రమాదం తప్పింది. అధికారులు స్పందించి ఆదుకోవాలని గ్రామస్తులు కోరారు.



మానకొండూర్: మండలంలోని అన్నారం గ్రామంలో ముదిరాజ్ సంఘం భవనానికి సమీపంలో కరీంనగర్–జమ్మికుంట రోడ్డుపై ఉన్న మూలమలుపు ప్రమాదకరంగా ఉంది. అధికారులు తారురోడ్డు వేసి దాని పక్కనే పెద్ద డ్రైనేజీ నిర్మించారు. మూలమలుపును గమనించని వాహనదారులు డ్రైజేజీలో పడిపోతున్నారని, ఇకనైనా సంబంధిత అధికారులు మలుపు వద్ద సూచిక, హెచ్చరిక బోర్డుతో పాటు రెయిలింగ్ ఏర్పాటు చేయాలని గ్రామస్తులు, వాహనదారులు కోరుతున్నారు.

సమస్య పరిష్కారానికి సంప్రదించాల్సిన అధికారి
రాజశేఖర్, ఆర్‌అండ్‌బీ ఏఈ సెల్: 94408 18867

వాట్సాప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సాప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి ‘సాక్షి’ కృషి చేస్తుంది.

మా ఫోన్ నంబర్లు: 9393557752, 9848408781, 8790144227



గంగాధర: అమ్మవారి వేషధారణలో చిన్నారులు



జమ్మికుంటలో కుంకుమపూజ

ఘనంగా కుంకుమపూజ

గంగాధర: మండలంలోని లక్ష్మీదేవిపల్లి గ్రామంలో దుర్గామాత మండపం వద్ద మహాలక్ష్మి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం కుంకుమపూజను నిర్వహించారు. అమ్మవారు మహాలక్ష్మి రూపంలో దర్శనం ఇవ్వగా చిన్నారులు అమ్మవారి వేషధారణతో ఆకట్టుకున్నారు.

జమ్మికుంట: మున్సిపల్ పరిధిలో దుర్గామాత నవరాత్రి ఉత్సవాలను భక్తులు ఘనంగా నిర్వహిస్తున్నారు. శుక్రవారం మోత్కులగూడెం గ్రామంలో భక్తాంజనేయస్వామి ఆలయంలో నెలకొల్పిన అమ్మవారి విగ్రహం వద్ద మహిళలు కుంకుమపూజ చేసి మొక్కులు చెల్లించుకున్నారు. భవానీ భక్తులు అన్నప్రసాద వితరణ చేశారు. కార్యక్రమంలో దుర్గాదేవి ఉత్సవ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

వెలిచాలలో వైభవంగా శ్రీ యాగం



యాగం నిర్వహిస్తున్న వేదపండితులు

రామడుగు: మండలంలోని వెలిచాల శ్రీలక్ష్మీ నృసింహస్వామి ఆలయంలో శుక్రవారం శ్రీ దుర్గాదేవి నవరాత్రోత్సవాల్లో భాగంగా ఐదో రోజు వేదపండితులు శ్రీయాగం వైభవంగా నిర్వహించారు. ఈసందర్భంగా పండితులు ప్రత్యేక పూజా కార్యక్రమాలు చేపట్టారు. కార్యక్రమం రామడుగు సింగిల్ విండో చైర్మన్ వీర్ల వెంకటేశ్వర్‌రావు, మాజీ జెడ్పీటీసీ కవితల ఆధ్వర్యంలో జరిగింది. గ్రామస్తులు, భవానీ భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



చొప్పదండిలో రజక సంఘం నాయకుల నివాళి



మానకొండూర్: కొండపల్కలలో..

చాకలి ఐలమ్మకు నివాళి

సాక్షినెట్‌వర్క్: చొప్పదండి, హుజూరాబాద్, మానకొండూర్, హుస్నాబాద్ నియోజకవర్గాల్లో శుక్రవారం చాకలి ఐలమ్మ జయంతి నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె చిత్రపటం, విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళి అర్పించారు. తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు, భూమి, భుక్తి, వెట్టిచాకిరి విముక్తి కోసం పోరాడిన వీరనారి, తెలంగాణ ప్రజల తెగువ, పోరాటం ప్రపంచానికి చాటిచెప్పిన ఉద్యమ తేజం, మహిళా లోకానికి స్ఫూర్తినిచ్చిన గొప్ప వనిత అని కొనియాడారు. వేడుకల్లో ఆయా పార్టీలు, రజక సంఘం నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



మానకొండూర్‌లో



హుజూరాబాద్‌లో...